


# మనం

## కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

ఆదివారం | 19 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 6










# హర హర మహాదేవ

# శంభో శంకర

- శివనామస్మరణతో మారుమోగిన ఆలయాలు

- వేములవాడ రాజన్నను దర్శించుకున్న లక్షలాది మంది భక్తులు

- కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 18 (మనం న్యూస్)॰ '' ఓం నమః శివాయ... హర హర మహాదేవ, శంభోశంకరా...'' అంటూ భక్తుల శివనామస్మర ణతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని యావత్ దేవాల యాలు మారుమోగిపోయాయి. మహా శివరాత్రి సందర్భంగా జిల్లా కేంద్రాలు, పట్టణాలే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని దేవాలయాల్లో శివ కళ్యాణం, ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు భక్తి శ్రద్ధల మధ్య అత్యంత వైభవోపేతంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అన్ని దేవాలయాలను విద్యుత్ దీపాలు, వివిధ పుష్పాలతో అందంగా అలంకరించారు. సూర్యోదయానికి ముందు బ్రహ్మ ముహూర్తం నుంచే అన్ని దేవాలయాల్లో శివరాత్రి ప్రత్యేక పూజలను ప్రారంభించగా, అప్పటి నుంచే భక్తులు దేవాలయాలకు చేరుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల్లోని అన్ని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

**: రాజన్న దర్శనానికి బారులు తీరిన భక్తులు :**

దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో మహా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా లక్షలాది మంది భక్తులు రాజన్న దర్శించుకున్నారు. రాజరాజేశ్వరస్వామిని దర్శించుకు నేందుకు సూర్యోదయం ముందు నుంచే భక్తులు క్యూలైన్‌లో బారులు తీరారు. మహా శివరాత్రి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా గుడి చెరువులో ఏర్పాటు చేసిన శివార్చన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వందలాది మంది కళాకారులు ప్రదర్శించిన ఒగ్గుడోలు, శాస్త్రీయ సంగీత నృత్య ప్రదర్శనలు, జానపద కళా ప్రదర్శనలు, కోలాటాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జాతరకు వచ్చే భక్తులు స్నానాల సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు వాటిల్లకుండా 24 మంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. భక్తుల సౌకర్యంతో పాటు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన స్థల పురాణం చరిత్రతో కూడిన వివరాలతో కూడిన ప్రత్యేక ఆప్‌ను జిల్లా యంత్రాంగం అందుబాటులోకి తీసుకువచ్చింది. జాతరకు వచ్చే భక్తుల రద్దీకి అనుగుణంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు.



# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఈటల

శంకరపట్నం, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం శంకరపట్నం మండలంలోని చింతలపల్లి గ్రామ దైవం శ్రీ భ్రమరాంభ సహిత మల్లిఖార్జున స్వామి వారిని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమములో కేశవపట్నం ఎంపిటిసి సభ్యులు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఏనుగుల అనిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు జంగా జైపాల్, మండల ప్రధాన కార్యదర్శి దాసరపు నరేందర్, ఉపాధ్యక్షులు అర్జున్, మండల బిజెపి నాయకులు పల్లె శివారెడ్డి, అన్నాడి మహేందర్ రెడ్డి,నిమ్మశెట్టి సంపత్, ఆలయ చైర్మన్ నిమ్మశెట్టి తిరుపతి, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు కేశవేణి అశోక్, సీనియర్ నాయకులు రేమిడి రాజిరెడ్డి, కట్కూరి ప్రభాకర్ రెడ్డి , దాసరి తిరుమల రెడ్డి, కోమల్ రెడ్డి, కట్కూరి తిరుపతి రెడ్డి, ఉమ్మెంతల శ్రీనివాస్ రెడ్డి, కేశవేణి సది, బడుగు రవి, ఆసరి వీరయ్య, అరవింద్, పూదరి తిరుపతి, రాజయ్య, బొంతల తిరుపతి,





మహేష్, శ్రీకాంత్, పల్లె పాపిరెడ్డి, పల్లె మహేశ్వర రెడ్డి, పల్లె మనోహర్ రెడ్డి, గీసిరి రణధీర్ రెడ్డి, నిమ్మశెట్టి వీరస్వామి, మునిగంటి ఐలయ్య పాల్గొన్నారు.

## శ్రీ మత్స్యగిరీంద్ర స్వామిని దర్శించుకున్న ఐఎఎస్ అధికారి అశోక్ రెడ్డి




శంకరపట్నం, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టులోని శ్రీ మత్స్య గిరీంద్ర స్వామి వారిని ఐఏఎస్ అధికారి కోరెం అశోక్ రెడ్డి మహా శివరాత్రి సందర్భంగా శనివారం దర్శించుకున్నారు. ఐఎఎస్ హోదా పొందిన అనంతరం మొట్ట మొదటి సారిగా ఆయన స్వగ్రామమైన కొత్తగట్టుకు వచ్చిన ఆయన శ్రీ మత్స్య గిరింద్ర స్వామి వారితో పాటు శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ సాగి మలహల్ రావు అశోక్ రెడ్డి ని శాలువాతో సన్మానించగా, అర్చకులు వేదాశ్వీరాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, ధర్మకర్తల పాలక మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశ మాల్వియాను అభినందించిన సిపి సుబ్బారాయుడు



కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): మహిళా సాధికారత, రక్షణతో కూడిన భారత దేశం గురించి చాటేందుకు సైకిల్ యాత్ర చేపట్టిన పర్వతారోహకురాలు ఆశ మాల్వియా శనివారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు అభినందించారు. దేశ వ్యాప్తంగా ఆమె నిర్వహిస్తోన్న సైకిల్ యాత్ర శనివారం కరీంనగర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ఆశా మాల్వియా సిపిని మర్యాదపూర్వకంగా కలిశారు. మధ్యప్రదేశ్ కు చెందిన ఆశ మాల్వియా గత ఏడాది నవంబర్ 1వ తేదీన గుజరాత్ నుండి ఈ యాత్రను ప్రారంభించారు. ఇప్పటివరకు ఆమె తొమ్మిది రాష్ట్రాల్లో పర్యటించారు. ఈ సైకిల్ యాత్ర సెప్టెంబర్ 29వ తేదీన ఢిల్లీలో ముగియనుంది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఆమె పర్యటించనున్నారు. ఈ పర్యటన సందర్భంగా ఎదురైనా అనుభవాలను సిపికి వెల్లడించారు. మహిళ సాధికారత, రక్షణతో కూడిన దేశం నిర్మాణంలో భాగంగా అవగాహన కల్పించేందుకు సైకిల్ యాత్ర చేపట్టానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ జి.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మహాశివరాత్రి పర్వదినం



శంకరపట్నం, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని అన్ని గ్రామాల్లోని ఆలయాల్లో శనివారం శివరాత్రి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని దేవాలయాలను సుందరంగా అలంకరించి, భక్తులకు ఎలాంటి అసౌక ర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. మండలంలోని తాడికల్, ఎరడ పల్లి, చింతలపల్లి, మొలంగూర్, కేశవపట్నం, కొత్తగట్టు, ముత్తారం, కన్నాపూర్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు, స్వామి వార్లకు మొక్కులు చెల్లించుకున్నారు.

## ప్రజాగోస..బిజేపి భరోసా కార్యక్రమంలో పాల్గొన్న ఈటల



వీణవంక-ఫిబ్రవరి18 (మనంన్యూస్) : మండలంలోని లస్మక్కపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో ప్రజాగోస ..బిజేపి భరోసా కార్నర్ సమావేశం బూత్ నెంబర్ 107లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి మాడ గౌతమ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి, జిల్లా నాయకులు ఎర్రబెల్లి సంపత్‌రావు, సర్పంచ్‌లు గాలేటి జ్యోతిసురేందర్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, నాయకులు జీడిమల్లేష్ ,సమ్మిరెడ్డి,బూత్ అధ్యక్షులు మద్దుల ప్రశాంత్‌పటేల్, గెల్లు ఓంప్రకాశ్‌యాదవ్ తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణం

వీణవంక-ఫిబ్రవరి18 (మనంన్యూస్): మండలంలోని మామిడాలపల్లి గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి జన్మనక్షత్రమైన శ్రవణం సందర్భంగా ఆలయంలో ఉదయం అంగప్రదిక్షణలు, శ్రీవారికి అభిషేకం, కల్యాణం నిర్వహించబడుతుందని ఆలయ అర్చకులు సంతోష్‌చార్యులుతెలిపారు. ఈ కల్యాణాన్ని రామోజు సత్యానారాయణ ,కొమ్మిడి శంకర్‌రెడ్డి ,లంబు రామిరెడ్డి లు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వైస్ చైర్మన్ గాదె రమణారెడ్డి తెలిపారు.

## సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం



ఇల్లందకుంట, ఫిబ్రవరి 18 మనం న్యూస్): అపర భద్రాదిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో ఉప ఆలయమైన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నవీన్ శర్మ, విజయ్ శర్మల ఆధ్వర్యంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణాన్ని మేళతాళాలు, వేదమంత్రోత్సవాల మధ్య కన్నుల పండువగా నిర్వహించారు. శివరాత్రి వేడుకలకు హాజరైన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఇవో కందుల సుధాకర్ చర్యలు చేపట్టారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ గణపతి, ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్, గ్రామ సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి బాలిక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

### పర్వతారోహకులు ఆశా మాల్వియా



కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): ప్రతి బాలిక ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని క్రీడాకారిణి, పర్వతారోహకులు ఆశ మాల్వియా అన్నారు. దేశ వ్యాప్తంగా సైకిల్ పై పర్యటిస్తోన్న ఆమె శనివారం కరీంనగర్ జిల్లాకు చేరుకుని జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లను కలిశారు. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాల్లో తాను పర్యటిస్తున్న సందర్భంగా ఎదురైనా అనుభవాలను వెల్లడించారు. అనంతరం మానకొండూరులోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారత, రక్షణతో కూడిన భారత దేశాన్ని గురించి చాటేందుకు తాను సైకిల్ పై భారత దేశ యాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బాలికలు వారి లక్ష్యం కచ్చితంగా నిర్దేశించుకోవాలని, సమస్యలు ఆ లక్ష్యం ముందు చాలా చిన్నవని అన్నారు. నవంబర్ 1న గుజరాత్ లో ప్రారంభమైన ఆశ మాల్వియా సైకిల్ యాత్ర సెప్టెంబర్ 29న ఢిల్లీలో ముగియనుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, సఖి అడ్మిన్ లక్ష్మి పాల్గొన్నారు.

# రూపాయికి 2 లక్షల బీమా కల్పించిన
# ఘనత మోడీ ప్రభుత్వందే



**- హామీలకే పరిమితమవుతోన్న బిఆర్ఎస్ ప్రభుత్వం**

**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్**

తిమ్మాపూర్, ఫిబ్రవరి 18 (మనం న్యూస్)ః కేవలం నెలకు ఒక రూపాయి, రోజుకు ఒక రూపాయికి రెండు లక్షల రూపాయల బీమా కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం మోడీ ప్రభుత్వమని, దేశ ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం అనునిత్యం ఆలోచన చేస్తూ, వారందరి అభ్యున్నతే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం విజయవంతమైన పాలన కొనసాగిస్తుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ అన్నారు. ప్రజలను అష్ట కష్టాలు పెట్టి, వారి జీవితాలతో చెలగాటమాడుతు, గోసపెట్టే దుర్మార్గపు ప్రభుత్వం రాష్ట్రంలో పాలన కొనసాగిస్తుందని, అలాంటి ప్రజా వ్యతిరేక బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, ప్రజల సంక్షేమం కోసం అనుక్షణం పరితపించే బిజెపి మోడీ ప్రభుత్వాన్ని ఆదరించాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలు, విజయాలు ఇంటింటికి చేరవేయాలని పిలుపు నిచ్చారు. శనివారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో శక్తి కేంద్ర స్ట్రీట్ కార్నర్ సమావేశం శక్తి కేంద్ర అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కళ్యాణ్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వ పథకాలు, సాధిస్తున్న విజయాలను, రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రచారం నిర్వహించాలన్నారు. మోడీ ప్రభుత్వం మొదటగా ప్రజా భద్రతకు పెద్ద పీట వేసిందని, అందులో భాగంగా వ్యక్తిగత భద్రతతో పాటు ఆరోగ్య భద్రతను కల్పించడానికి తగిన చర్యలు తీసుకుందన్నారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం ద్వారా సంవత్సరానికి 330 రూపాయలు, సురక్ష బీమా యోజన పథకం ద్వారా 12 రూపాయలు చెల్లిస్తే రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వర్తించే విధంగా చేసిందని, ఈ పథకాలలో కేవలం ఒక్క రోజుకు ఒక్క రూపాయి కంటే తక్కువ, నెలకు ఒక్క రూపాయి తో రెండు రకాల పథకాలతో 2 లక్షలబీమా అవకాశం కల్పించడం చారిత్రకమైందన్నారు. ప్రజలఆరోగ్య భద్రత కోసం ఐదు లక్షల రూపాయల ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని తీసుకు వచ్చి, ప్రతినెల 250 రూపాయలు 15 సంవత్సరాలు వరకు చెల్లిస్తే,తిరిగి ఆ పథకం ద్వారా ఐదు లక్షల పైచిలుకు మొత్తం మనకు అందేలా గొప్ప పథకాన్ని తీసుకువచ్చిందని,ఈ పథకం ఆడపిల్లలకు వరం లాంటిదన్నారు. అసంఘటిత కార్మికుల భద్రత కోసం ఈ శ్రమ్ పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల భద్రత కోసం అలాంటి పథకం ఏదైనా ఉందా? ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నుంచి దేశ సరిహద్దుల వరకు కేంద్ర మోడీ ప్రభుత్వం గతంలో ఎప్పుడూ లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు.రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం రాజకీయ స్వలాభం , ఓట్ల కోసం కాంట్రాక్టర్ల మేలు కోసం ఇన్నేళ్లుపడరాని పాట్లు పడిందని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ,పథకాల కోసం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని నేడుఐదు లక్షల కోట్ల అప్పుల మయంగా మార్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల పేర్లు మార్చి రాష్ట్రంలో పథకాలు అమలు చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలోని కేసీఆర్ సర్కార్ సొమ్మొకడిది సోకొకడిది అనే విధంగా వ్యవహారం చేస్తుందని, తొమ్మిది సంవత్సరాల్లో కెసిఆర్ ప్రభుత్వం లెక్కలేని హామీలు , వాగ్దానాలుఇచ్చి ప్రజానీకాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు. రైతులకు ఉచిత ఎరువులు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3016, వృద్ధాప్య పింఛన్లు, రేషన్ కార్డులు, ఒంటరి మహిళలకు పింఛన్లు ఇలా చెప్పుకుంటూ పోతే వాగ్దానాలు హామీలు అనేకం ఉన్నాయని , వాటిని అమలు చేయకుండా సామాన్య ప్రజానీకాన్ని కెసిఆర్ సర్కార్ మోసం చేసిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా చార్జీల పెంపులు తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నాయని, అందుకు ఉదాహరణ పెట్రోల్, డీజిల్ ధరలేనన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకంటే తెలంగాణలోనే డీజిల్, పెట్రోల్ పై పది రూపాయలు అధికంగా వసూలు చేస్తున్నారన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం అనేక పథకాలను తీసుకువచ్చిందని, బిజెపి శ్రేణులు పథకాలన్నిటిపై అవగాహన కలిగి ఉండాలని, కెసిఆర్ ప్రభుత్వ హామీలు వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమైనందున ఆ విషయాలన్నింటినీ ప్రజలకు చేరవేసే విధంగా చేయాలని సూచించారు. అలాగేశక్తి కేంద్రాల పరిధిలోని పోలింగ్ బూతులను మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వర చారి, జిల్లా కార్యవర్గ సభ్యుడు బూట్ల శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షుడు గడ్డం అరుణ్ , శక్తి కేంద్ర అధ్యక్షులు రాజు యాదవ్, వేల్పుల మల్లేశం, బూత్ కమిటీ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా మహా శివరాత్రి వేడుకలు



మెట్‌పల్లి, ఫిబ్రవరి 18 (మనం న్యూస్)ః పట్టణంలోని ఆరాపేట శివాలయంలో మహా శివరాత్రి పర్వదిన వేడుకలను శనివారం అత్యంత భక్తి శ్రద్ధల మధ్య కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు స్వామి వారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం రాజిరెడ్డి, కౌన్సిలర్‌లు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**శివాలయంలో రుద్రరాజు దంపతుల ప్రత్యేక పూజలు**

**కొత్తపల్లిలో...** కొత్తపల్లి మున్సిపాలిటి పరిధిలోని అతి పురాతనమైన బ్రహ్మసూత్రం కలిగిన స్వయంభూ మహా శివాలయంలో మహా శివరాత్రి వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవదేవున్ని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామి వారికి దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయ పాలక వర్గ సభ్యులు, సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వాసాల రమేష్ , నాయకులు వేముల శేఖర్, గున్నాల రమేష్, మాజీ ఉపసర్పంచ్ ఎర్రం కనకా రెడ్డి, సుంకె సత్యం, అర్చకులు నాగరాజ్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.



**: దుర్గాభవానీ ఆలయంలోని**

**శ్రీ సుందరేశ్వర స్వామికి విశేష అలంకరణ**



**కరీంనగర్‌లో....** మహాశివరాత్రి సందర్భంగా కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయం ప్రాంగణంలోని శివాలయంలో శివరాత్రి వేడుకలను అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సుందరేశ్వర స్వామి వారికి పంచామృతాభిషేకం, ప్రాతఃకాల పూజ, శివలింగ అభిషేకాలు, గర్భాలయంలో మధ్యాహ్న విశేష పూజ, అర్చనలు, ప్రదోషకాల బిల్వార్చన పూజ, నిశీ పూజ, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకంలను ఆలయ ప్రధానార్చకులు వవనకృష్ణ శర్మ నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగళ లక్ష్మన్, కార్పొరేటర్ వంగళ శ్రీదేవి, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## 30 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత



తిమ్మాపూర్, ఫిబ్రవరి 18 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో శనివారం అక్రమంగా నిల్వ ఉంచిన 30 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకుని, ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామ శివారులోని శిథిలావస్థలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లలో బియ్యం నిల్వ ఉంచారనే సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం దాడి జరిపారు. ఈ సందర్భంగా 30 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. గన్నేరువరం మండలం కాసింపేట గ్రామానికి చెందిన ఆడెపు రాజ్ కుమార్ (45) అనే వ్యక్తి బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచాడని విచారణలో తేలడంతో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. చుట్టుపక్క గ్రామాల నుండి కొనుగోలు చేసి ఈ పిడిఎస్ బియ్యాన్ని సిద్దిపేట, నిజామాబాద్ ప్రాంతాలకు అక్రమంగా రవాణా చేసేందుకు నిల్వ ఉంచినట్లు నిందితుడు ఈ సందర్భంగా వెల్లడించాడు. పట్టుకున్న బియ్యాన్ని ఎల్ఎండి పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. టాస్క్ ఫోర్స్ ఏసిపి జె.విజయసారథి ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడిలో ఇన్స్పెక్టర్లు సృజన్ రెడ్డి, ఎం.రవీందర్, ఎస్సైలు సాంబమూర్తి, రఘుపతి, నరసింహారావు, ఏఆర్ ఎస్ఐ నర్సయ్య, టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

**శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**



రామగిరి,ఫిబ్రవరి 18 మనం న్యూస్ : రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో గల శ్రీ ఉమా మహేశ్వరస్వామి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రామగిరి ఎస్సై రవిప్రసాద్ దంపతులు,ఏఎల్‌పి జీఎం వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామునే స్వామి వారికి అభిషేకం చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సర్పంచ్ గంట పద్మ వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై రవి ప్రసాద్ దంపతులను, జీఎం వెంకటేశ్వర్లు కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# ఓం నమః శివాయ









ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మహా శివరాత్రి జాతర వేడుకలు శనివారం అత్యంత భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ దేవాలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజలు, శివపార్వతుల కళ్యాణ వేడుకలకు హాజరైన భక్తులు

















## బిఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరిన 70 మంది



కరీంనగర్, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): 23 వ డివిజన్ ఆదర్శనగర్ కు చెందిన ముదిరాజ్ సంఘం మాజీ పట్టణ అధ్యక్షులు బోయిని శ్రీనివాస్‌తో పాటు 70 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు బిజెపి నార్త్ జోన్ అధ్యక్షులు పాదం శివరాజ్ ఆధ్వర్యంలో శనివారం భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఎంపి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ ప్రవీణ్ రావు, కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్, దుర్శెట్టి అనూప్, కొమ్మర రవిందర్ రెడ్డి, వొడ్నాల కోటేష్, కైలాస నవీన్, పైడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధల మధ్య మహా శివరాత్రి వేడుకలు

జమ్మికుంట రూరల్, ఫిబ్రవరి 18 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల వ్యాప్తంగా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధల మధ్య జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోని అన్ని శివాలయాలతో పాటు ఇతర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వావిలాల, తనుగుల మాచనపల్లి, జగ్గయ్యపల్లి, కోరపల్లి, మడిపల్లి గ్రామాల్లోని శివాలయాలను ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్





నియోజకవర్గ ఇంచార్జి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ జమ్మికుంటలోని శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయంతో పాటు, ఆబాది జమ్మికుంటలోని శ్రీ మహాలింగేశ్వరస్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

# శివనామ స్మరణతో మారుమ్రోగిన శైవ క్షేత్రాలు



కాల్వశ్రీరాంపూర్,ఫిబ్రవరి 18 మనం న్యూస్ : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలోని ఆయా ఆలయాలలో భక్తులు ఉదయాన్నే వెళ్లి శివునికి అభిషేకాలు మారేడు పత్రి దళాలు తునికి పండ్లు,ద్రాక్ష మొక్క జొన్న రకరకాల పూలు పండ్లతో అభిషేకాలు పూజలు చేసి ఆలయాలతో శివనామమరణతో శేష భక్తజన సంద్రహంతో ఆలయాలు కిటలు కిటలు ఆడాయి. కూనారం గ్రామంలోని జగదాంబ దేవి ఆలయంలో లగున్యాస రుద్రాభిషేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నారగోని లక్ష్మణ్,జూపాక రాజు,కోశాధికారి దాసి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి సిరిపురం రమేష్,సహాయ కార్యదర్శి గిట్ల శ్రీలత రెడ్డి,వార్డు మెంబర్ కుంభం రాజు,ఆలయ అర్చకులు నిట్టూరి అంబరీష్ శర్మ,ఆయా గ్రామాలలోని భక్తులు,నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొని ఘనంగా శివరాత్రి వేడుకలను జరుపుకున్నారు.

**మంథనిలో......** మంథని పట్టణ కేంద్రానికి సమీపంలో ఉన్న గోదావరి నది తీరం శివనామ స్మరణతో మారు మ్రోగింది. మంథని పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో గల గోదావరి వె ళ్ళే రహదారి భక్తజనంతో కిటకిటలాడింది. మంథని మండలం చుట్టూ ప్రక్క గ్రామాల ప్రజల శనివారం ఉదయం నాలుగు గంటల నుండి పుణ్యస్నానాలు ఆచరించి శైవ క్షేత్రాలను సందర్శించి శివనామస్మరణతో తన్మయం చెందారు. పట్టణంలోని శ్రీ భిక్షేశ్వరస్వామి దేవాలయంలో ఉదయం ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట కౌన్సిలర్ పెండ్రు రమాదేవి,సెగ్గం రాజేష్ ఉన్నారు. మంథని గోదావరి తీరంలో పుణ్య స్నానాలు చేసిన భక్తులకు ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మంథని సీఐ సతీష్,ఎస్సై వెంకటేశ్వర్లు తమ పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే అన్ని శాఖల అధికారులు,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును గోదావరి తీరంలో భక్తుల కొరకు ఏర్పాటు చేశారు. అలాగే ఆలయ ధర్మ కర్తల మండలి,మరో వైపు మున్సిపల్ పాలక మండలి,మున్సిపల్ సిబ్బందితో చైర్‌పర్సన్ పుట్ట శైలజ శివరాత్రి పర్వదినం కొరకై ఏర్పాట్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

**పుణ్య స్థానాలకు వచ్చిన భక్తులకు అల్పాహారం పంపిణీ**

**భక్తులకు అల్పాహారం వడ్డిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

మంథని పట్టణంలో మహాశివరాత్రి సందర్భంగా గోదావరి పుణ్యస్థానాలు ఆచరించడానికి వచ్చిన భక్తులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం అల్పాహారం,మినరల్ వాటర్ ఉచిత పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ కార్యదర్శి,మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భక్తులకు అల్పాహారాన్ని వడ్డించారు. అనంతరం భక్తులకు,మంథని నియోజకవర్గ,జిల్లా ప్రజలకు,కాంగ్రెస్ పార్టీ నాయకులకు,ఈ సందర్భంగా ఆయన మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షులు సెగ్గం రాజేష్,మున్సిపల్ కౌన్సిలర్ పెండ్రి రమ,అజీమ్‌ఖాన్,శశిభూషణ్ కాచే,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.





# జిఎం ఏపిఏ ని సన్మానించిన ఆయల కమిటీ

రామగిరి,ఫిబ్రవరి 18 మనం న్యూస్ : స్థానిక ఎస్ అండ్ పిసి ఆవరణలో గల శ్రీ త్రయంబకేశ్వర ఆలయంలో శనివారం శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పూజారులు రాజేష్,ప్రశాంత్ ల ద్వారా విశిష్ట పూజలు నిర్వహించడం,ఉదయం శ్రీ త్రయంబకేశ్వర స్వామి అభిషేకం,హోమమె తదితర కార్యక్రమాలు జరిగినవని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిఎం ఏపిఏ కొప్పుల.వెంకటేశ్వర్లు ఆలయంలో విశిష్ట పూజలను నిర్వహించడం జరిగింది. మొట్ట మొదటి సారిగా ఈ ఆలయానికి విచ్చేసిన వారికి ఆ ఆలయం యొక్క విశిష్టతను,నిర్వహణ వివరాలను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణ తో పాటు ఇలా దైవభక్తితో కార్యక్రమాలు చేయడం గురించి ఎస్ అండ్ పిసి సిబ్బందిని అభినందించడం జరిగింది. తదనంతరం ఆలయ కమిటీ తరపున ఆలయ గౌరవ అధ్యక్షులు ఇసంపల్లి రమేష్,జిఎం(ఏపిఏ)ని శాలువాతో సత్కరించ డం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కోశాధికారి బొట్ల శివశంకర్,కమిటీ సభ్యులు కట్కూరి సురేష్,గుత్తికొండ రాజేందర్,జమేదార్ మురళీకృష్ణ,జగతి రాజస్వామి,తదితరులు పాల్గొన్నారు.



## రామగిరి మండలం పన్నూర్ ఎక్స్ రోడ్ వద్ద

# బిఆర్ఎస్ ఫ్లెక్సీల రగడ




రామగిరి ,ఫిబ్రవరి 18 మనం న్యూస్ : తెలంగాణ సీఎం పుట్టిన రోజు సందర్భంగా రామగిరి మండలం పన్నూర్ ఎక్స్ రోడ్ వద్ద పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు (లడ్డు) ,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ తో పాటు మంత్రి హరీష్‌రావు,కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్సీ కవిత,రాజ్యసభ సభ్యులు సంతోష్‌రావు,జిల్లా అధ్యక్షులు ఫోటోలతో పాటు,జడ్పీ చైర్మన్ ,రామగిరి మండల నాయకులతో, ప్రజాప్రతినిధుల,సర్పంచ్ లతో, ఎంపీటీసీలతో సీఎం కి శుభాకాంక్షలతో ఫోటోలు పెడితే,అది జీర్ణించుకోలేని కొందరు కావాలని రాత్రికి రాత్రే తొలగించి ఒక్క నాయకుడిదే పెద్దగా పెట్టుకొని మిగితా బహుజన నాయకులని చివరికి హరీష్‌రావు,కవిత,సంతోష్‌రావు,ప్రభుత్వ విఫ్ బాల్క సుమన్ ఫోటో తొలగించడం మంథనిలో ఇప్పుడు హాట్ హాట్ టాఫిక్‌గా నడుస్తుంది. ఆ యాడ్ ఏజెన్సీని బెదిరించడాలు,ఇంత కక్ష పూరిత రాజకీయాలు చేయడం ఏంటి అని సొంత పార్టీ నేతలను, బహుజన వాదులను, కించపరిచడం ఏంటి అని,ఫ్లెక్సీ లను తొలగించి సొంత పార్టీ నేతలకి ఏమి సందేశం ఇస్తున్నారు అని మంథని ప్రజలందరూ చర్చించుకుంటున్నారు.

# నిరుపేద యువతకి పుస్తే,మట్టెలు పంపిణీ



కాల్వశ్రీరాంపూర్,ఫిబ్రవరి 18 మనం న్యూస్ : మండల కేంద్రానికి చెందిన గంగాధరి రమ్య వివాహానికి జూలపల్లి జెడ్పీటిసి కెసిఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దు లక్ష్మణ్ శనివారం పుస్తే,మట్టెలు అందించారు. యువతి తండ్రి శంకరయ్య చిన్ననాడు మృతిచెందగా తల్లి లక్ష్మీ పెంచి పెద్దచేసి పెళ్లి చేస్తుండుగా, లక్ష్మీ ఆర్థిక పరిస్థితిని స్థానిక సేవాదళ నాయకుడు జనగామ రవి లక్ష్మణ్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి పుస్తే,మట్టెలు పంపిణీ చేసినందుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ సేవాదళ నాయకులు కాంతయ్య,బైరి కుమార్ ,సాయినాథ్,దోబిళ్ళ సుబ్బారావు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం



చిగురుమామిడి, ఫిబ్రవరి 18,(మనం న్యూస్) : బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని బీజేపీ జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి అన్నారు. శనివారం మండలంలోని ఉల్లంపల్లి గ్రామంలోని శక్తి కేంద్రం ఇంచార్జీ కంది శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్ మిటింగ్‌లో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటల కరెంట్ ఇస్తున్నామని చెబుతున్నప్పటికి రైతులు పలు గ్రామాల్లో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారన్నారు. రైతు బంధు పథకంతో చిన్న, సన్న కారురైతులకు జరిగిన ప్రయోజనం ఏమి లేదన్నారు. ప్రధాని నరేంద్రమోదీ చిన్న, సన్నకారు రైతులకు లబ్ధి చేకూరేలా పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా ఎంతో మంది చేయూతనందిస్తున్నారన్నారు. అతేకాకుండా ఆయుష్మాన్ భరత్ పథకం ద్వారా రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయాలను కల్పిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు దుడ్డేల లక్ష్మీ నారాయణ, పైడిపల్లి శ్రీనివాస్, కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బోయిని ప్రశాంత్, సయ్యద్ షరీఫ్, తిరుపతి, హనుమయ్య, పూర్ణచందర్ తదితరులు ఉన్నారు.

## మేరుసంఘం ఆధ్వర్యంలో ఘనంగా కుల దైవం ఉత్సవాలు



పెద్దపల్లి,ఫిబ్రవరి18(మనంప్రతినిధి)పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మేరుకుల దైవం శంకర్ దాసమయ్య పేరు మీద ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణంలోని దేవాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహాశివరాత్రి రోజున ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ముత్యాల పోచమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి శివాలయం మీదుగా శోబాయాత్ర నిర్వహించారు. ఈకార్యక్రమంలో మేరుకుల సంఘం నాయకులు, మేరుకుల సభ్యులందరూ పాల్గొన్నారు.

## హిమ్మత్‌నగర్‌లో ఈటల పరామర్శలు



వీణవంక-ఫిబ్రవరి18 (మనంన్యూస్): మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు ఈటల రాజేందర్ గ్రామంలోని ఆడేపు శ్రీనివాస్ భార్య ఇటీవల మఋుతిచెందగా వారి కుటుంబాన్ని , క్రిమి సంహారక మందు తాగిన జొన్నల రవి, అనారోగ్యంతో బాధపడుతున్న మారంపుల్లారెడ్డి కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట బూత్ అధ్యక్షులు కృష్ణ, బిజేపి నాయకులు మారం తిరుపతిరెడ్డి, లకోట వెంకన్న, యువమోర్చా నాయకులు మోర్తాల రఘువరణ్, అమరేందర్, నల్ల కోమల్‌రెడ్డి ,ఇర్షాద్‌లు ఉన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

చిగురుమామిడి, ఫిబ్రవరి 18,(మనం న్యూస్) : మండల వ్యాప్తంగా మహాశివరాత్రి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మండలంలోని ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని పార్వతి చంద్రశేఖర స్వామి శివాలయం లో జరిగిన శివరాత్రి వేడుకలకు మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకలుఉ ఎస్‌గౌడ్, కంది తిరుపతిరెడ్డి, చిటిమల రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఓరుగంటి భారతీదేవి, పొన్నం సంపత్, షాబుద్దీన్, వంగ కనుకయ్య, లచ్చిరెడ్డి, సంజీవ్, బోయిని నరేష్, ఎనగందుల లక్ష్మణ్, సంపత్‌గౌడ్, బోయిని వేణుతాకూర్, నరేందర్‌సింగ్, పీచు మల్లారెడ్డి, సంతోష్, నరసింహారెడ్డి, జిల్లెల సంజీవ్‌లు పాల్గొన్నారు.

**స్వయంభూ రాజేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు..**

మండలంలోని పొట్టపల్లిలోని స్వయంభూ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, నాయకులు బెజ్జంకి రాంబాబు, ముప్పిడి దేవేందర్‌రెడ్డి, మల్లం సదానందం తదితరులు ఉన్నారు.

**ఎంపీపీ ప్రత్యేక పూజలు...** మండ ల కేంద్రంలోని శివాలయంలో ఎంపీపీ కొత్త



వినీత శ్రీ నివాస్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అకవరం భవానీ ప్రసాద్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పెనుకుల తిరుపతి, యువజన విభాగం నాయకులు విద్యాసాగర్‌టెడ్డి, పీచు నరేందర్‌రెడ్డిలు ఉన్నారు.





# శివ నామస్మరణతో మారుమ్రోగిని శివాలయాలు

## ఉదయాన్నే శివాలయాలకు పోటెత్తిన భక్త జనం మహాదేవున్ని మనసార స్మరించారు

పెద్దపల్లి, ఫిబ్రవరి 18(మనం ప్రతినిధి): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లాలోని శివాలయాలు శివనామ స్మరణతో మార్మోగాయి. హర హర మహాదేవ శంబోశంకరా... అంటూ భక్తులు ఉదయం నుంచే శివాలయాలంలో మహాదేవున్ని మన సారా స్మరించుకున్నారు. శివాలయాలలో మహాశివరాత్రి త్రికాలర్చనలు, మహిమాన్విత ఃశివప్రియరాత్రిః మహాశివరాత్రి, మహాదేవునికి సహాస్త్ర లింగార్చన,శివాభిషేకంతో విశేషపుణ్యఫలంః లభిస్తుందని ఉదయాన్నే





భక్తులు భారులు తీరి మ్రొక్కులు చెల్లించుకున్నారు.

**ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పరమ శివున్ని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శివాలయంలో మహాశివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి మ్రొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారికి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. దర్శన అనంతరం ఆలయ కమిటి ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఇల్లందుల క్రిష్ణమూర్తి, విశ్వనాథ్, తినేటి రాజులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మారుమ్రోగిన ఆలయాలు

వీణవంక-ఫిబ్రవరి 18 (మనం న్యూస్) : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలోని శివాలయంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ,ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ శనివారం స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రామిడి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ర భగవాన్‌రెడ్డి, చింతల శ్యామ్‌సుందర్‌రెడ్డి, చదువు జైపాల్‌రెడ్డి, సాహెబ్‌హుస్సేన్, జున్నూతుల మధుకర్‌రెడ్డి, శ్రీపతిరెడ్డి, అనిల్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి,మల్లారెడ్డి, కోమల్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**అన్ని గ్రామాలలో....**మండలంలోని అన్ని గ్రామాల్లోని శివాలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు.



శనివారం భక్తులతో శివాలయాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు శివలింగానికి పంచామృతంతో అభిషేకాలుచేశారు. ఈ రోజు శనిత్రయోదశి,మహాశివరాత్రి పర్వదినం కావడం విశేషం. భక్తులు చేసిన శివనామస్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి. భక్తులకు అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.